DECCAN Chronicle
5 MAY 2018

SELF | DEVELOPMENT ■ The state plans to setup 40 skill development centres

# 40 skill development centres in AP

DC CORRESPONDENT
KAKINADA, MAY 4

**■ THE APSDC, in collaboration with Department of Skill Development, Entrepreneurship and Innovation and the state government, on Friday conducted an awareness programme to operate SIEMENS Centers in the district cluster.**

**■ THE AIM of APSDC is to develop technical, communication and employability skills of the students who do not get an opportunity during campus placements, he said.**

Andhra Pradesh Skill Development Corporation (APSDC) chairman G. Subba Rao on Friday said that the state government has set up 40 skill development centres. These include 34 technical skill development centres, four centres for excellence in the faculty of Mechancial, ECE and EEE.

The APSDC, in collaboration with Department of Skill Development, Entrepreneurship and Innovation and the state government, on Friday conducted an awareness programme to operate SIEMENS Centers in the district cluster.

Mr Subba Rao, who was the chief guest at the programme, said that the managements of various colleges should encourage the student fraternity to develop their skill sets with the tools provided in the SIEMENS Lab to acquire hands on experience and gain practical knowledge to grab the global opportunities.

The aim of APSDC is to develop technical, communication and employability skills of the students who do not get an opportunity during campus placements, he said, adding that it has collaborated with reputed companies and institutions to provide training to the students and to bridge the gap between the industry and academia.

Mr Rao said KLA Motors absorbed 4,000 persons trained from APSDC through JNTU Anantapur and Siemens.

The JNTUK Vice-Chancellor in-charge, S. Ramakrishna Rao, said experience counts more than theoretical knowledge for practical learning.

Estd. 1938
ఆంధ్రప్రభ
Journalism first!
తూర్పు గోదావరి
EAST GODAVARI
శనివారం 5. మే 2018

# స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లతో విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి

..ఇన్‌చార్జి విసి రామకృష్ణారావు




**కాకినాడరూరల్, ప్రభన్యూస్:** నూరు శాతం విద్యార్థులు ఉద్యోగాలు పొందేలా వారి నైపుణ్యాలను అభివృద్ధిపరిచే దిశగా ఏపిఎస్ఎస్‌డిసిను నెలకొల్పి విద్యార్థులకు ప్రపంచీకరణ సవాళ్లను ఎదుర్కొనేలా శిక్షణనిచ్చేందుకు 40 స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలను నెలకొల్పి వాటిలో 34 టెక్నికల్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్‌గాను, ఆరు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గాను తీర్చిదిద్ది మెకానికల్, ఈసిఈ, ఈఈఈ విభాగాలలో ప్రయోగశాలను నెలకొల్పామని జెఎన్‌టియుకె ఇన్‌చార్జి విసి ప్రొఫెసర్ ఎస్ రామకృష్ణారావు పేర్కొన్నారు. వర్శిటీ సెనెట్‌హాల్లో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపిఎస్ ఎస్‌డిసి), డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ బ ఇన్నోవేషన్ విభాగం ఆధ్వర్యంలో సెన్సిటైజేషన్ ప్రోగ్రాం టు ఆపరేషనలైజ్ సీమెన్స్ సెంటర్స్ ఇన్ ఈస్ట్‌గోదావరి క్లస్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న విసి మాట్లాడుతూ సాంకేతిక విద్యాసంస్థలకు, పరిశ్రమలకు మధ్యనున్న అంతర్యాన్ని చెరిపివేసి విద్యార్థులకు స్కిల్ సెట్‌ను అభివృద్ధిపరిచేలా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు వ్యవహరిస్తాయన్నారు. విద్యార్థులకు వివిధ ప్రాజెక్టలను రూపొందించి సంఘంలో నెలకొన్న సమస్యలకు సృజనాత్మకతతో కూడిన పరిష్కారాలను అందించేలా శిక్షణను ఇస్తామన్నారు.

ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ఏపిఎస్ఎస్‌డిసి స్పెషల్ సెక్రటరీ ప్రొ.ఘంటా సుబ్బారావు మాట్లాడుతూ ఐఐటిలలో కూడా లేనటువంటి ఆధునిక ల్యాబ్ సౌకర్యాలను స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లలో నెలకొల్పి స్కిల్ సెట్‌ను అభివృద్ధిపరుస్తున్నామన్నారు. నూతన పోకడలతో నెలకొన్న సాంకేతిక నైపుణ్యాలను వివిధ పరికరాల ద్వారా విద్యార్థులకు నేర్పించి విశ్వవిద్యాలయాలు, పాలిటెక్నిక్‌లు, డిగ్రీ, ఐటిఐలలోని విద్యార్థులకు శిక్షణను ఇప్పిస్తున్నామని తెలిపారు. ఇటీవల కియా మోటర్స్ అనంతపురం జెఎన్‌టియులో 4వేల మంది విద్యార్థులను ఎంపిక చేసి వారిని జార్జియా, అట్లాంటాలోని పరిశ్రమలను క్షేత్రస్థాయి పరిశీలనకు పంపించిందని, ఇంకా 1500మంది నిరుద్యోగులకు అవకాశం కల్పించనుందన్నారు.

విశ్వవిద్యాలయాలు సొంతంగా నెలకొల్పలేని కొన్ని ఖరీదైన పరికరాలను జర్మనీ బేస్డ్ సీమెన్స్ సెంటర్‌లు నెలకొల్పి విద్యార్థులకు పరిశోధనలపై అవగాహన కల్పించి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందన్నారు. ఏపిఎస్ఎస్‌డిసి ద్వారా 3లక్షల మందికి శిక్షణను ఇవ్వడానికి లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఏపిఎస్ఎస్‌డిసి యూనివర్శిటీ కో-ఆర్డినేటర్ ప్రొ.ఎల్.సుమలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిజైన్ టెక్ సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ హరిప్రసాద్, ఏపిఎస్ఎస్‌డిసి ప్రాజెక్ట్ మేనేజర్ డా.బి.నాగేశ్వరరావు, ఏపిఎస్ఎస్‌డిసి కన్సల్టెంట్ డా.ఎన్.శైలజ, రెక్టార్ ప్రొ.కె.పూర్ణానందం, ఓఎస్‌డి ప్రొ.కెవి.రమణ, యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్ డా.ఏ.ఎం.ప్రసాద్, డైరెక్టర్‌లు, ప్రోగ్రాం డైరెక్టర్‌లు, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.